RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 244 శనివారం, సెప్టెంబర్ 19, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

మాకు మరో 9.56 లక్షల ఇళ్లు

కేటాయించండి

: కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల, సీఎస్ సంజయ్ జాజు ఉన్నారు. తెలంగాణకు 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్? యోజన పథకంలో భాగంగా రాష్ట్రానికి తొలి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించిన సంగతి తెలిసిందే.తెలంగాణకు 2 లక్షల పీఎంఏవైజీ ఇళ్లుతెలంగాణలోని 11.56 లక్షల పేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని సీఎం గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, 2 లక్షలు మంజూరు అయ్యాయి. మిగిలిన 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్రమంత్రికి వివరించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్‌నినో నేపథ్యంలో తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం సహకారం ఇవ్వాలని



కోరారు. తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు తెలంగాణలో సన్నబియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేస్తున్నట్లు సీఎం తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్?ను రైతులకు అందించి ప్రోత్సహిస్తున్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించేం దుకు సహకారం అందించాలని శివరాజ్‌సింగ్‌ను సీఎం కోరారు.హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రుల సమావేశం జరుగు తండటంతో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్‌కు వచ్చారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కేసీఆర్, హరీశ్ రావు భూములపై

పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న



హైదరాబాద్ :తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్యబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యా సాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తా మని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంత ేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్ నీటి నిల్వలు

భారీగా తగ్గాయి



హైదరాబాద్, సెప్టెంబర్ 18: తెలంగాణ ప్రజల ముందున్న ఎల్‌నినో సమస్యను అత్యంత తీవ్రంగా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎన్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై లఘు చర్చ మొదలైంది. మంత్రి ఉత్తమ్ చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య విరామాలు పెరగడం జరుగుతోందన్నా రు. దీని ప్రభావంతో జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని తెలిపారు. రైతుల పంటలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రజల తాగునీటి భద్రతపై ఒకేసారి ఒత్తిడి ఏర్పడుతోందన్నారు.ముఖ్యంగా విత్తనాలు వేసే కీలక సమయంలో వర్షం పడకపోవడం రైతుకు ప్రకృతి సమస్య మాత్రమే కాదని.. రైతు పెట్టుబడి, అప్పులు, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన జీవన్మరణ సమస్య అని మంత్రి చెప్పుకొచ్చారు. అందుకే ఈ అంశంపై రాజ కీయ ఆరోపణలు కాకుండా.. వాస్తవ గణా ంకా లు, శాస్త్రీయ ఆధారాలతో చర్చ జరగాలని తెలి పారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పరి స్థితి ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. గత ఏడాది ఇదే సమ యానికి కృష్ణా బేసిన్‌లోని మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల లైవ్ స్టోరేజ్ సుమారు 333 టీఎంసీలు ఉందని.. ఈ ఏడాది అదే సమ యానికి లైవ్ స్టోరేజ్ సుమారు 160 టీఎ ంసీలకు పడిపోయిందన్నారు. అంటే గత ఏడా దితో పోలిస్తే భారీగా నీటి నిల్వ తగ్గిందని తెలి పారు. ఈ పరిస్థితి రైతుల సాగునీటితో పాటు తాగునీటి భద్రతపైనా ప్రభావం చూపే అవ కాశం ఉందన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణా ళికతో తాగునీరు, సాగునీరు, విద్యుత్ అవస రాలను సమన్వయం చేయాల్సిన పరిస్థితి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రమాదకర స్థితిలో

ఒరిగిన భవనం

- భయాందోళనలో స్థానికులు



హైదరాబాద్ :హైదరాబాద్ గచ్చిబౌలి గోవన్‌పల్లిలోని ఓ నాలుగంతస్తుల భవనం ఒకవైపునకు ప్రమాదకరంగా ఒరిగింది. 40 నుంచి 50 గజాల స్థలంలో ఈ నాలుగంతస్తుల భవనాన్ని నిర్మించారు. భవనం ఏ క్షణంలో కూలుతుందోనన్న భయాందోళనలో స్థానికులు ఉన్నారు. పక్కకు ఒరిగిన భవనాన్ని అధికారులు పరిశీలించారు. ఈ భవనం కూల్చివేతకు మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే

తప్పుడు కేసులు పెట్టారు




హైదరాబాద్ :ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. కేటీఆర్‌తో పాటు మరో ముగ్గురు నిందితులు కూడా నేటి విచారణకు వచ్చారు.కేసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలా అని ప్రభుత్వం చూస్తుందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై ఎన్ని కేసులు పెట్టినా ఏం చేయలేరని అన్నారు. బీఆర్ఎస్‌లోని నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టాలనేదే కాంగ్రెస్ లక్ష్యంగా కనబడుతోందని మండిపడ్డారు. మేనిఫెస్టోను అమలు చేయడంపై కాకుండా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేశారని ఆక్షేపించారు. ఫార్ములా ఈ రేస్? కేసులో నాంపల్లి ఏసీబీ కోర్టు విచారణ అనంతరం కేటీఆర్? మాట్లాడారు.మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వుకేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్? చెబుతున్నారని, ముఖ్యమంత్రి తమ ఆస్తులు తీసుకొని ఒక రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. ఆయనకు ఇదే తమ ఆఫర్ అని పేర్కొన్నారు. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతామని, రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని అన్నారు. రూ.లక్ష కోట్లలో మిగిలిన రూ.99 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఆ డబ్బులతో రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, పంటలకు బోనస్ హామీలు అమలు చేయొచ్చన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆడబిడ్డలకు తులం బంగారం కూడా ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు పెట్టారన్న ఆయన, తమను ఎంత ఇబ్బంది పెట్టినా తట్టుకుంటామన్నారు.హైదరాబాద్‌కు 70 కిలోమీటర్ల దూరంలో కేసీఆర్ ఎవ్వుడో భూమి కొన్నారని కేటీఆర్ తెలిపారు. అప్పట్లో ఎకరా రూ.5 లక్షలు ఉన్నప్పుడే కేసీఆర్ భూమి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నారని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. వెయ్యి ఎకరాలు అని చెప్పి ఇటీవల అసెంబ్లీలో కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని రేవంత్‌రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. 'రేవంత్‌రెడ్డి ఎన్ని కేసులు పెడతావో పెట్టుకో - ఏం చేయలేవ'ని హెచ్చరించారు.ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్ నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో విచారణకు ఏ1 కేటీఆర్‌తో పాటు ఏ2 అరవింద్ కుమార్ (ఐఏఎస్), ఏ3 బి.ఎల్.ఎన్.రెడ్డి కూడా హాజరయ్యారు. విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణ అక్టోబర్ 30కి వాయిదా వేశారు. అనుమతులు, ఆర్థిక విధివిధానాలు పాటించలేదని ఏసీబీ పేర్కొంది. ఏసీబీ ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకొని నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఫార్ములా-ఈ రేసు కేసులో ఏ-1గా కేటీఆర్, ఏ-2గా ఐఏఎస్ అర్వింద్ కుమార్, ఏ-3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్.రెడ్డి, ఏ-4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు ఉన్నారు. వ్యక్తిగత కారణాలతో గత విచారణకు కేటీఆర్ గైర్హాజరయ్యారు.

దశాబ్దాల నిరీక్షణకు తెర

25 వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్న సీఎం

అమరావతి, సెప్టెంబర్ 18 : దశాబ్దాలుగా ఇళ్ల హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాల కలను సాకారం చేస్తున్నామంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. (శనివారం) విశాఖపట్నంలో సీఎం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న 28,445 కుటుంబాలకు పూర్తి హక్కులను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.11 మండ లాల పరిధిలో రూ.8,874 కోట్ల విలువైన 19,33,853 చదరపు గజాల స్థలాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. 25 వేల పేద కుటుంబాలకు తమ నివాసాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజే స్తున్నామని ప్రకటించారు. ఆయా నివాసాలకు శాశ్వత హక్కులతో ప్రతి కుటుంబానికి ఆస్తి, భవిష్యత్తుకు భరోసా, ఆత్మగౌరవం ఉంటుందని వివరించారు. ప్రపంచస్థాయి నగరంగా మారుతున్న విశాఖపట్నంలో సామాన్య



కుటుంబాలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

నా జీవితం తెరిచిన పుస్తకం.. దగ్గరుండి

నా భూములన్నీ చూపిస్తా



హైదరాబాద్, సెప్టెంబర్ 18: బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో భూ కబ్జాలకు పాల్పడ్డారని అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో అధికారులు తన భూములను తనఖీ చేయనున్నారన్న అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు.ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, నేతలపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా భూములు చూసేందుకు కాంగ్రెస్ నేతలు వస్తున్నారట.. . డ్రోన్లు పెట్టి ఫొటోలు తీస్తారట.. ఇవన్నీ ఎందుకు.. నేనిక్కడే ఉన్నా.. నాకు చెబితే అన్ని ఏర్పాట్లూ నేనే చేయిస్తా కదా.. దగ్గరుండి నా భూములన్నీ చూపిస్తా.. దాని కోసం వందల మంది పోలీసులు, బుల్లెట్ ప్రూఫ్ బండ్లు ఎందుకు.. నా జీవితం తెరిచిన పుస్తకం.. ఎన్నికల అఫిడవిట్‌లో నా భూములు, ఆస్తుల వివరాలు స్పష్టంగా తెలియజేశా.. మీలా నేను ప్రజల సొమ్ము దోచుకోలేదు.. కబ్జాలు చేయలేదు.. ' అని హరీశ్ రావు పేర్కొన్నారు.

22ఏ భూములపై

సర్కార్ కీలక నిర్ణయం



హైదరాబాద్, సెప్టెంబర్ 18:
తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరి ంచేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియ మించారు. ఆ సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హను మంతు సభ్యులుగా ఉంటారు.22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమ స్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కాం ానికి కార్యాచరణను రూపొందించనుంది.

అనంతగిరిపల్లిలో ప్రత్యేక ఓటర్ల
జాబితా సవరణ కార్యక్రమం



● ఓటు హక్కును కాపాడుకోండి.. మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి

?వికారాబాద్, సెప్టెంబర్ 19 (తెలంగాణ డైలీ న్యూస్): వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పదవ వార్డు అనంతగిరిపల్లిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వికారాబాద్ పురపాలక సంఘం ఉపాధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు సంఘం అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ అర్ద సుధాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ?ఈ సందర్భంగా అర్ద సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అధికారులు జారీ చేసిన సమాచార పత్రాలు (నోటీసులు) అందుకున్న ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన 13 రకాల ధ్రువ పత్రాలలో ఏదో ఒక సరైన పత్రాన్ని నిర్ణీత సమయంలోగా క్షేత్రస్థాయి అధికారులకు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అనంతగిరిపల్లి వార్డు ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని, ఓటర్ల జాబితాలో ఎటువంటి తొలగింపులకు తావులేకుండా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్, క్షేత్రస్థాయి అధికారులు, వార్డు అధికారులు, స్థానిక నాయకు లు అధ్యక్షుడు రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ మురళి, నిర్వా హకు లు రాజు నాయక్, సామాజిక మాధ్యమ ప్రతి నిధులు నరసింహులు, బాలరాజు తది తరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో మోగిన ఎన్నికల నగారా
అక్టోబర్ 9న పోలింగ్

హనుమకొండ చౌరస్తా. ఆర్టీసీలో ఎన్నికల నగారా మోగింది. సుమారు ఎనిమిదేళ్లుగా అందరూ ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం (యూనియన్) ఎన్నికలకు ఎట్టకేలకు ఆర్టీసీ యాజమాన్యం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు శుక్రవారం ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర కార్మిక శాఖ అధికారికంగా విడుదల చేసింది. అక్టోబర్ 9న పోలింగ్, 17న ఫలితాలు వెలువడనున్నాయి. దీంతో వరంగల్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల్లో ఎన్నికల వేడి మొదలైంది.ఆర్టీసీలో గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 21వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. అక్టోబర్ 9న ఓటింగ్ నిర్వహిస్తారు. అక్టోబర్ 17న ఓట్ల లెక్కింపు పూర్తిచేసి విజేతలను ప్రకటించనున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. దాంతో.. వరంగల్ రీజియన్ పరిధిలోని ఆర్టీసీ డిపోల్లో(హనుమకొండ, వరంగల్-1, వరంగల్-2, నర్సంపేట, పరకాల, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, తొరూరు) యూనియన్ల సందడి, ప్రచారం ముమ్మరమైంది. చివరిసారిగా ఆర్టీసీలో 2018లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి.

ఇప్పుడు 2026 గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ముందుగా గుర్తింపు కార్మిక సంఘం కోసం ఎన్నికలు జరిపి.. అనంతరం ప్రభుత్వంలో విలీనం చేపడతామని ప్రభుత్వం తెలిపింది. ఆర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియ నేపథ్యంలో ఈ గుర్తింపు సంఘం ఎన్నికలు అత్యంత కీలకంగా మారడంతో సంఘాల మధ్య తీవ్ర పోటీ నెలకొననుంది.గెలిస్తేనే గుర్తింపుఆర్టీసీ సంస్థలో పలు కార్మిక సంఘాలు, యూనియన్లు ఉన్నాయి. అయితే ఎన్నికల్లో విజయం సాధించిన సంఘాలనే చట్టబద్ధమైన గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ ఎన్నికలను ప్రాంతీయ, రాష్ట్రస్థాయిల్లో వేర్వేరుగా నిర్వహిస్తారు. ఈ రెండు స్థాయి లకు సంబంధించి ఓటర్లకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలను అందిస్తారు. కార్మికుల హక్కుల రక్షణలో గుర్తింపు సంఘానిదే ప్రధాన పాత్ర. ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపు, సీఆర్‌తో పాటు జీతాల సవరణ, బోనస్లు, కరువు భత్యం(డీఏలు), పెండింగ్ బకాయిలు, సర్వీసు నిబంధనలలో మార్పులు, డిపోల పనివేళలు వంటి అత్యంత కీలకమైన సంఘానికి నేరుగా



ఆర్టీసీ యాజమాన్యంతో, ప్రభుత్వంతో అధికారిక చర్చలు జరిపే ఏకైక చట్టబద్ధమైన హక్కు ఈ యూనియన్‌కే దక్కుతుంది.

కార్మికుల సంక్షేమానికి సంబంధించి యాజమాన్యంతో చట్టబద్ధ ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ఆర్టీసీలో పనిచేసే వరంగల్ రీజియన్‌స్థాయి అధికారి హోదా మినహా మిగిలిన కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, కార్మికులందరూ ఈ ఎన్నికల్లో ఓటు వేసే హక్కును కల్పించారు. సుధీర్ఘకాలం తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఆర్టీసీ డిపోల్లో ఇప్పటికే ఎన్నికల వేడి మొదలైంది. కార్మిక సంఘాలు కూడా తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నాయి.రంగంలోకి గుర్తింపు సంఘాలుఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ రావడంతో కార్మిక సంఘాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే డిపోల వారీగా ప్రచారం కూడా ముమ్మరం చేశాయి. గెలిచిన సంఘాన్ని ప్రభుత్వంలో విలీనానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడంతో గెలుపు కోసం కార్మిక సంఘాలు కష్టపడుతున్నాయి. డిసెంబర్ 9న విలీన ప్రక్రియపై తుది ప్రకటన చేసే అంశంపై ప్రభుత్వం నుంచి ఇప్పటికే ఆర్టీసీ యాజమాన్యానికి సంకేతాలు అందినట్లు సమాచారం. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు ఏప్రిల్ నెలలో సమ్మె చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం సహా యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టారు.

కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎన్నికలు సహా విలీనంపై ఫోకస్ పెట్టారు.

సర్వారం తండాలో కేసీఆర్
చిత్రపటానికి క్షీరాభిషేకం

కొత్తగూడెం టౌన్, ? తండాల సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పరి తపించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఆదివాసీ గిరిజనుల తండాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం ఆలోచన చేసి, అనేక సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా అద్భుతమైన పథకాల సృష్టికర్త కేసీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు నాయకులు. ఎస్టీల రిజర్వేషన్ 10 శాతానికి పెంచి 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సుజాతనగర్ మండలం, సర్వారం తండాలో గిరిజనులు బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ



ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు

కొప్పుల హరీశ్వర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

● కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ



?పరిగి, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్, పరిగి నియోజకవర్గానికి ఐదుసార్లు ఎమ్మెల్యే గా సేవలందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన స్వర్గీయ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా పరిగి మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఘన నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా కొప్పుల హరీ శ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు కొప్పుల హరీశ్వర్ రెడ్డి. ఆయన పరిగి ప్రాంత అభివృద్ధి కోసం అంకితభావంతో విశేషంగా కృషి చేశారు. ?పరిగి గడ్డపై ఆయన వేసిన అభివృద్ధి ముద్ర ఎప్పటికీ చెరిగిపోదు. ఆయన చూపిన అభివృద్ధి బాట, పాటించిన రాజకీయ విలువలు, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఎప్పుడూ ఆదర్శమే. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికీ చిరస్మరణీయమే. నాయకులు మరణించినా వారి ఆశయాలు మాత్రం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మీర్ తాహేర్ అలీ కొనియాడారు

యువతిని నిర్బంధించి.. ఇద్దరు రైల్వే పోలీసులతో సహా ఆరుగురు అత్యాచారం

బెంగళూరు: కుటుంబంతో గొడవ వల్ల ఒక యువతి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఆమెను కొందరు వ్యక్తులు నిర్బంధించారు. ఇద్దరు రైల్వే పోలీసులతో సహా ఆరుగురు ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యవసర సహాయ నంబర్‌ను ఆమె సంప్రదించడంతో మహిళా పోలీసులు రక్షించారు. కర్ణాటకలోని యాద్గిర్‌లో ఈ దారుణం జరిగింది. బెంగళూరుకు చెందిన 22 ఏళ్ల యువతి కుటుంబ సమస్యల కారణంగా ఇంటిని వీడింది. రైలులో ప్రయాణించిన ఆమె తెల్లవారు జామున యాద్గిర్ చేరుకున్నది. రైల్వే స్టేషన్‌లో ఒకచోట కూర్చొని ఉన్నది.కాగా, ఆ యువతితో కలిసి రైలులో ప్రయాణించిన మల్లు అలియాస్ మల్లప్ప అనే వ్యక్తి ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నాడు. సహాయం చేస్తానని నమ్మించి రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక రూమ్‌కు తీసుకెళ్లాడు. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించగా పెళ్లి చేసుకుంటానని చెప్పి లొంగదీసుకున్నాడు. మరునాడు రైల్వే పోలీస్ శరణప్ప, మరో పోలీస్ సిబ్బంది ఆ రూమ్‌కు వచ్చారు. ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమెను బెదిరించారు. అక్కడే ఉండాలని ఆదేశించారు.ఆ మరుసటి రోజు ఆ యువతిని వేర్వేరు ప్రాంతాలకు తరలించారు. అక్కడ మహేష్, ఆకాష్ అలియాస్ పప్పు, హర్ష అలియాస్ సుధాకర్ అనే ముగ్గురు యువకులు కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు.కొన్ని రోజుల పాటు రూమ్‌లో బంధీగా ఉన్న ఆ యువతి చివరకు యాద్గిర్ మహిళా పోలీస్ స్టేషన్ అత్యవసర సహాయ నంబర్‌ను సంప్రదించింది. తన దుస్థితిని వారికి వివరించింది.కాగా, యాద్గిర్ మహిళా పోలీసులు వెంటనే స్పందించారు. కాగా, యాద్గిర్ మహిళా పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువతిని ఎక్కడ బంధించి ఉంచారో అన్నది తెలుసుకున్నారు. అక్కడకు వెళ్లి ఆమెను రక్షించారు. బాధితు రాలి వెల్లడించారు.

ఫిరాయింపుల రాజకీయాలకు హైకోర్టు గట్టి షాక్

● రేవంత్ సర్కార్ చిల్లర రాజకీయాలకు ఇదే చెంపపెట్టు

● దానం నాగేందర్ సభ్యత్వం రద్దుపై ఏ.ఎస్. రసూల్ హర్షం

పరిగి, సెప్టెంబర్ 19 (తెలంగాణ డైలీ న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అత్యంత సంచలనంగా మారిన పార్టీ ఫిరాయింపుల ఉదంతంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వెళ్లిన దానం నాగేందర్ ఎమ్మెల్యే సభ్యత్వంపై హైకోర్టు అనర్హత వేటు వేయడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పరిగి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏ.ఎస్. రసూల్, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. న్యాయస్థానం తీసుకున్న ఈ సంచలన నిర్ణయం ద్వారా ఫిరాయింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారికి ఒక గట్టి హెచ్చరిక జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ..తెలంగాణలో రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న చిల్లర రాజకీయాలకు, అనైతిక ఫిరాయింపుల ప్రోత్సాహానికి ఈ హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని రసూల్ ఘాటుగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమ వైపునకు లాక్కునే నీచమైన సంస్కృతికి కాంగ్రెస్ తెరలేపిందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా, వెనుకంజలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతూ అధికార దాహంతో ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతోందని ఆయన దుయ్యబట్టారు.ప్రజలు ఎన్నుకున్న పార్టీ గుర్తును, గెలిపించిన ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేస్తూ



పార్టీ మారిన ప్రతి ఒక్కరికి కోర్టు తీర్పుల రూపంలో తగిన శాస్తి తప్పదని రసూల్ హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం ప్రతిపక్షాలను బలహీనపరచాలని చూస్తున్న కుట్రలు నేడు న్యాయస్థానం ముందు బట్టబయలయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ?ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా రాజ్యాంగం పట్ల, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం ఎప్పటికీ చెక్కుచెదరదని ఆయన పేర్కొన్నారు. ఈ అనర్హత వేటు కేవలం దానం నాగేందర్ పై మాత్రమే కాదని, ఫిరాయింపు లను ప్రోత్సహిస్తున్న రేవంత్ ప్రభుత్వ పరిపాలనా విధానంపై పడిన బలమైన దెబ్బ అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జరుగుతున్న అప్రజాస్వామిక పరిణామాలపై ప్రజలందరూ తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన రేవంత్ సర్కార్, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇలాంటి ఫిరాయింపుల నాటకాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను పక్కనబెట్టి, రాజకీయ క్రీడలు ఆడుతున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని ఏ.ఎస్. రసూల్ అన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అక్రమ మార్గాలను అనుసరించినా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంపై, పార్టీ చేస్తున్న పోరాటంపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని చెప్పారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న నిరంతర న్యాయ పోరాటానికి దక్కిన తొలి ఘన విజయం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

రాబోయే రోజుల్లో మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేల మీద కూడా ఇదే రీతిలో చట్టపరమైన చర్యలు ఉంటాయని, రాజ్యాంగం గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చట్టసభల పవిత్రతను కాపాడటంలో న్యాయస్థానాలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో మేలు చేస్తాయని రసూల్ కొనియాడారు.?రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పు కనువిప్పు కావాలని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. పరిగి మండల మైనార్టీ సెల్ తరఫున హైకోర్టు తీర్పును తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని, న్యాయం వైపు నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నా మని రసూల్ పేర్కొన్నారు.

రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న
దివ్యశక్తి మిల్లు





● కాలుష్యంతో అన్నదాతల గోస..

● ప్రశ్నిస్తున్న రైతులపై బెదిరింపులు

● విష జలాలతో పాడవుతున్న పంటలు

● దివ్య శక్తి మిల్లు పై కఠిన చర్యలు తీసుకోవాలి - జోసెఫ్ డిమాండ్

కొందుర్గు, సెప్టెంబర్ 19 (తెలంగాణ డైలీ న్యూస్): మండలంలోని దివ్యశక్తి పేపర్ మిల్ నుండి వెలువడుతున్న కాలుష్యం కారణంగా స్థానిక రైతులు పడుతున్న గోస వర్ణనాతీతం. కంపెనీ విడుదల చేస్తున్న విషతుల్యమైన వ్యర్థ జలాలు నేరుగా అన్నదాతల పంట పొలాల్లోకి ప్రవహించడంతో వేలాది ఎకరాల్లో పంటలు నాశనమైపోతున్నాయి. పెట్టుబడులు పెట్టి, అష్టకష్టాలు పడి సాగు చేసిన పంట కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు సత్తయ్య, రాములు, రామచంద్రయ్య తదితరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ దారుణ పరిస్థితిపై బాధితులు స్పందించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన పీసీబీ అధికారి శ్రీకాంత్ తన బృందంతో కలిసి దివ్యశక్తి పేపర్ మిల్ లోపల సంపూర్ణ తనిఖీలు చేపట్టారు. కంపెనీ నుంచి బయటకు వస్తున్న కాలుషిత నీటి నమూనాలను సేకరించారు. ల్యాబ్ టెస్ట్ రిపోర్టులు రాగానే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు, కంపెనీ హెచ్ఆర్ సతీష్ రైతులను బెదిరింపులకు గురిచేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని, కంపెనీ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరిస్తున్నారు. కొందుర్గు గ్రామ యువకుడు జిల్లెల జోసెఫ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ.. ?కొందుర్గు మండల ప్రజల ప్రాణాలతో, రైతుల కన్నీళ్లతో దివ్యశక్తి పేపర్ మిల్ యాజమాన్యం చెలగాటమాడుతోంది. ఇప్పటికైనా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించి తనిఖీలు చేయడం అభినందనీయం, కానీ ఈ తనిఖీలు కేవలం తూతూమంత్రంగా మారకూడదు. ల్యాబ్ టెస్టింగ్ రిపోర్టులో వందశాతం వాస్తవాలు వెలుగులోకి రావాలి. ఒకవేళ ఆ రిపోర్టులో కంపెనీకి వ్యతిరేకంగా ఫలితాలు వస్తే, కేవలం నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టకుండా ఆ పేపర్ మిల్‌పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, సీజ్ చేసే వరకు కఠిన చర్యలు తీసుకోవాలి. ?రైతుల పొలాల్లోకి విషం కక్కుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యానికి కొమ్ముకాస్తూ, ప్రశ్నించే రైతులపై, యువతపై హెచ్ఆర్ సతీష్ లాంటి వారు బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు. కంపెనీ యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపులను యువజన సంఘాలుగా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పటికైనా అధికారులు బాధ్యులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవాలి.

లేనిపక్షంలో కొందుర్గు యువతను, రైతులను ఏకం చేసి దివ్యశక్తి పేపర్ మిల్ గేట్ల ముందు అసాధారణ రీతిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తాము.

ప్రభుత్వాలు, అధికారులు స్పందించి అన్నదాతల బతుకులను నిలబెట్టాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.

?రైతులకు, ప్రజలకు తక్షణ న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని జిల్లెల జోసెఫ్, హెచ్చరించారు.

దళితుల భూములు కబ్జా

బొందలు ధ్వంసం

● నిందితులను కఠినంగా శిక్షించాలి..

● రైతు సంఘాల డిమాండ్

మోమిన్ పేట్, సెప్టెంబర్ 19
తెలంగాణ డైలీ న్యూస్

దళితుల భూములు కబ్జా చేసి, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల తహశీల్దార్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం బూరుగుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 68లో రెండున్నర ఎకరాలు, సర్వే నంబర్ 75లో నాలుగున్నర ఎకరాల ఇమామ్ ఎస్సీల భూమిని రియల్ ఎస్టేట్ బ్రోకర్లు కబ్జా చేశారు. సంగారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మహమ్మద్ ముద్దసేర్, మంతెన కాడి కృష్ణంరాజు, వంశీరాజు తప్పుడు పత్రాలు సృష్టించారు. మోమిన్ పేట్ మండల ఎమ్మార్వోతో కుమ్మక్కై పట్టాలు



చేయించుకుని, దళిత రైతులను భూముల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు. అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడంతో పాటు, జేసీబీలతో దళితుల బొండాలను ధ్వంసం చేశారు.బాధితులు తమ భూముల్లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నిస్తే, దళిత యువకులు మరియు మహిళలపై అక్రమ కేసులు పెట్టి వేధించిన పోలీసులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను కోరారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని విడిచిపెట్టి, బాధితులైన దళిత పేద రైతులపై కేసులు పెట్టి జైలుకు పంపడం సమంజసం కాదని స్పష్టం చేశారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇచ్చినా స్పందించలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల కార్యాలయం, పోలీస్ స్టేషన్ ముందు నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ?ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు మేకల రామయ్య, దశరథ, రాజారత్నం, పోచయ్య, శేఖర్, ప్రవీణ్, చిన్న రామయ్య, శ్రీనివాస్, అశోక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు మేకల శ్రీని

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు..

● పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
రంగారెడ్డి జిల్లాఫరూక్‌నగర్ మండలం కమ్మదనం గ్రామంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన పలువురు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఉపసర్పంచ్ జగన్ మరియు వార్డు మెంబర్ పి. మహేష్ ఆధ్వర్యంలో ఈ భారీ చేరికల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ?ఈ కార్యక్రమానికి కమ్మదనం సర్పంచ్ లత కిరణ్ కుమార్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు శివగళ్ల రాజు, నాయకులు రాఘవేందర్ రెడ్డి, శ్రీశైలం, శివగళ్ల వెంకట్, చెన్నయ్య గౌడ్, బాల్ రాజ్, నర్సిములు, శివగాళ్ల నర్సిములు, యాదయ్య తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీలోకి చేరిన యువకులు, నాయకులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సాదరంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి చిన్న సమస్యను సైతం శ్రద్ధగా పరిష్కరించడానికి ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న మంచి పనులకు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా ఆకర్షితులమై మేమంతా స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరాము. కేసీఆర్ గారి పాలనలో జరిగిన అభివృద్ధే మాకు స్ఫూర్తి.

వాటిలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం.. - నవీన్ రెడ్డి

ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని, పార్టీ విధానాలను నమ్మి బీఆర్ఎస్లోకి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి మా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. పార్టీని నమ్మి వచ్చిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాము. కమ్మదనం గ్రామాభివృద్ధికి మా వంతు పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది. మీ అందరి అండదండలతో షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలపరుస్తామని నవీన్ రెడ్డి తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్, వార్డు మెంబర్ పి. మహేష్ తో పాటు కె. యాదయ్య, ఇ. కేశవ్, కె. రమేష్, ఎస్. వంశీ, జె. హరి, ఇ. శివ కుమార్, ఇ. యాదగిరి, కె. నవీన్, టి. అభిషేక్, పి. వర్ధన్, పి. మున్నా, జె. లోకేష్, పి. విజయ్, పి. కుశ, పి. బన్ని, బి. చందు మరియు కె. శ్రీశైలం తదితరులు అధికారికంగా గులాబీ కండువా కప్పుకున్నారు.

ఘనంగా హరీశ్వర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



● భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





పరిగి, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి మూడో వర్ధంతి వేడుకలు పరిగి పట్టణంలోని ఆయన నివాసంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పరిగి నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా విజయం సాధించి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకునిగా ఆయన పేరు సంపాదించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించి పరిగి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఆయన జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ?ఈ వర్ధంతి వేడుకల్లో కొప్పుల పరిశ్వర్ రెడ్డి సతీమణి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు కార్యకర్తలు ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ?ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ, కొప్పుల హరిశ్వర్ రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడే కాదని, పరిగి ప్రజల కుటుంబ సభ్యుడిగా అందరితో మమేకమయ్యారని కొనియాడారు. నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు, రోడ్లు మరియు విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టసుఖాల్లో ముందుండే నాయకుడిగా ఆయన ఎప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు.

పరిగి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆయన వేసిన పునాదులే కారణమని, ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను భవిష్యత్తు లోనూ ముందుకు తీసుకువెళ్తామని నాయకులు స్పష్టం చేశారు. ?ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజలు, వివిధ మండలాల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నాయకునికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు బంధు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్

● ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ముమ్మరం

పరిగి, సెప్టెంబర్ 19 (తెలంగాణ డైలీ న్యూస్) :
భారత ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎటువంటి లోపాలకు తావులేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను గట్టిగా ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి స్వయంగా క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ?బూత్ స్థాయి అధికారులు కేవలం సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ వంటి వాటికే పరిమితం కాకుండా, విధిగా క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికీ నేరుగా వెళ్లి భౌతికంగా సర్వే పూర్తి చేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ?ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని, తద్వారా పనులను మరింత




వేగవంతం చేసి ప్రజలకు సకాలంలో సేవలందించాలని సిబ్బందికి హితవు పలికారు. ?ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు కొత్త పేర్ల నమోదు వంటి అంశాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించే దిశగా అధికారులు విసూత్న ప్రచార కార్యక్రమాలను చేపట్టా లని పిలుపుని చ్చారు. ముఖ్యంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా స్వచ్ఛ భారత్ మున్సిపల్ వాహనాలపై మైకులను ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఊరూవాడ ప్రచారం నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచనలు చేశారు.యువత కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఈ అద్భుత అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ?ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి, నిర్దేశిత గడువులోగా సర్వే పనుల ను పూర్తి చేయాలని, పనుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై తగిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శక పద్ధతిలో జరిగేలా చూస్తూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సదుపాయాలను హెల్ప్ డెస్క్ వద్ద కల్పించాలని అధికారులను ఆదేశించారు. చివరిగా, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపరచడంలో పౌరుల ఎభాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించిన కలెక్టర్, అధికారులందరూ సమస్వయంతో పనిచేసి ఈ సర్వేను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ మల్లేష్, మండల పరిషత్ అభివృద్ధి అది, కారి హరిప్రియ రెడ్డి, అలాగే ఎన్నికల ఉప తహసీల్దార్ అనిల్ బాబు తదితర స్థానిక అధికార యంత్రాంగం అంతా పాలుపంచుకున్నారు.

పేదల ఖాతాల్లో లక్ష కోట్లు వేస్తావా

మాకున్న ప్రతి ఇంచు భూమి రాసిస్తాం



: పేదల ఖాతాల్లో లక్ష కోట్లు వేస్తామంటే తమ పేరిట ఉన్న ఇంచు భూమిని కూడా రాసిస్తామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంపర్ ఆఫర్ ఇచ్చారు. తమ కుటుంబానికి లక్ష కోట్ల భూములు ఉన్నాయంటూ సీఎం చేసిన ఆరోపణలపై సవాల్ విసిరిన కేటీఆర్ పాలనా వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఆయన అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని ఎక్స్ పోస్ట్‌లో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్క శాతం కూడా నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. తమ పేరుతో ఉన్న ఆస్తులన్నింటినీ రాసిస్తామని, రాష్ట్రంలోని పేద ప్రజల ఖాతాల్లో రూ.లక్ష కోట్లు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారం చూడండి'సీఎం రేవంత్.. నువ్వు చేసిన ఆరోపణల్లో ఒక్కటంటే ఒక్క శాతం నిజం లేకపోయినా.. నీకు ఓ ఆఫర్ ఇస్తున్నా. మా కుటుంబానికి లక్ష కోట్ల భూములంటూ పనిగట్టుకుని చేస్తున్న విష ప్రచారంపై నీకు ఓ సవాల్ విసురుతున్నా. మాకున్న ఆస్తులన్నీ రాసిస్తాం.. రాష్ట్రంలోని పేద ప్రజల ఖాతాలో రూ.లక్ష కోట్లు వేస్తావా?" అని కేటీఆర్ ప్రశ్నించా రు.తెలంగాణలోని పేద ప్రజల ఖాతాల్లో వెంటనే రూ.లక్ష కోట్లు వేస్తానంటే తమ పేరుతో ఉన్న ప్రతి ఇంచు భూమిని ఉన్నపళంగా రాసిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. పేదల ఖాతాల్లో లక్ష కోట్ల రూపాయలు వేసేంత ధైర్యం లేకుంటే తనపై చేస్తున్న ప్రచారాన్ని ఇకనైనా ఆపి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "నీ పిచ్చి ప్రచారాన్ని ఇకనైనా మానుకుని వెంటనే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పు" అని అన్నారు.రాజకీయ వార్తలు చదవండిఅప్పుడు వెయ్యి.. ఇప్పుడెలా లక్ష కోట్లుకేసీఆర్ కుటుంబానికి వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇంతకాలం చేసిన ప్రచారం బెడిసికొట్టడంతో ఇప్పుడు లక్ష కోట్ల భూములంటూ రేవంత్ రెడ్డి కొత్త ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఉన్నది 67 ఎకరాలు మాత్రమేనని రేవంత్ రెడ్డే అసెంబ్లీలో స్వయంగా అంగీకరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్తు చేశారు. అలాంటప్పుడు మళ్లీ కుతంత్రాలతో కట్టుకథలు అల్లుతున్నారని ఆయన విమర్శిం చారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెయ్యి రోజుల పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు విషయంలో జరిగిన మోసాల నుంచి, 22ఏ భూముల అంశం నుంచి నాలుగు కోట్ల మంది ప్రజల దృష్టిని ఇలాంటి ఆరోపణలతో మళ్లించలేరని ఆయన స్పష్టం చేశారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నాట్య నివేదన

విచ్చేస్తున్న సింగపూర్ నృత్య కళాకారులు

సింగపూర్: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్న వేళ సింగపూర్‌కు చెందిన కూచిపూడి నృత్య కళాకారులు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నాట్య నివేదన సమర్పించేందుకు తిరుమలకు విచ్చేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (ుణ) సౌజన్యంతో శ్రీ సాంస్కృతిక కళాసారథి--సింగపూర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుంది. సింగపూర్‌కు చెందిన అభినయ నాట్యాలయ -- ప్రత్యూష అవధానుల శిష్యబృందం, మాతృశ్రీ సాయి అకాడమీ -- నిషిత యాబాజీ శిష్య బృందంకు చెందిన 22 మంది కూచిపూడి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గురువులతో కలిపి సుమారు 45 మంది ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడసేవ సందర్భంగా.. తిరుమల మాడవీధుల్లో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సింగపూర్ బృందం కూచిపూడి నృత్యంతో నాట్య నివేదన సమర్పించనుంది. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయ కళలను అభ్యసిస్తున్న యువ కళాకారులు తమ సొంత ఖర్చులతో భారత్‌కు వచ్చి శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో నాట్య సేవ చేయడం విశేషం. ముఖ్యంగా సింగపూర్, జర్మనీ నుంచి



కళాకారులు తొలిసారిగా స్వీయ ఖర్చులను భరించి తిరుమల బ్రహ్మోత్సవాల్లో పాల్గొని నాట్య నివేదన సమర్పించడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకు రానుంది.ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొనే కళాకారులకు వీఐపీ దర్శనం, లడ్డూ ప్రసాదాలతో పాటు స్థానిక రవాణా సదుపాయాలను టీటీడీ అందించనుంది. విదేశాల్లో పెరుగుతున్న తెలుగు తరానికి మన సంస్కృతి, సాహిత్యం, సంగీతం, నృత్య సంప్రదాయాలను పరిచయం చేసి, వాటిని కొనసాగించేలా ప్రోత్సహించడమే శ్రీ సాంస్కృతిక కళాసారథి-- సింగపూర్ ప్రధాన లక్ష్యాలలో ఒకటని సంస్థ అధ్యక్షులు రత్న కుమార్ కవుటూరు తెలిపారు.

ఈ నాట్య నివేదన కార్యక్రమాన్ని ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులు వీక్షించవచ్చు. సెప్టెంబర్ 19న సాయంత్రం 6:00 గంటలకు , సెప్టెంబర్ 20న ఉదయం 8:00 గంటలకు తిరుమల మాడవీధుల్లో సమర్పించనున్న సింగపూర్ నృత్య కళాకారుల నాట్య నివేదనను భక్తులు వీక్షించి, కళాకారులను ఆశీర్వదించాలని నిర్వాహకులు కోరారు.

శనివారం,
సెప్టెంబర్ 19, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక

ఎమ్మెల్యే నిర్లక్ష్యం

అర్ధాంతరంగా నిలిచిన కంకల్ రోడ్డు

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా..
- పరిగి ఎమ్మెల్యే తీరుపై భగ్గుమన్న రవీందర్..
- అభివృద్ధిని గాలికొదిలేశారంటూ తీవ్ర విమర్శలు
- వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే రాస్తారోకోలు చేస్తాం..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కోఆర్డినేటర్ రవీందర్



పరిగి, సెప్టెంబర్ 19 (తెలంగాణ డైలీ న్యూస్) :

ఎమ్మెల్యే నిర్లక్ష్యం అర్ధం తరంగా నిలిచిన రోడ్డు పెరుగుతున్న ప్రమాదాలు.. నిరసనలు చేపట్టిన పట్టించుకోని ఎమ్మెల్యే అధికారులు, ఎమ్మెల్యే నిర్లక్ష్యం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు వెంట నే రోడ్డు నిర్మించకుంటే పెద్ద ఎత్తున రాస్తా రోకోలు చేస్తామని హెచ్చరించిన భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మైభరత్ కోఆర్డినేటర్ రవీందర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో అభివృద్ధి జాడ గాలికొ దిలేశారని, ప్రజల ప్రాణాలతో చెలగాటలా డేలా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా అర్ధాంతరంగా నిలి చిపోయిన వికారాబాద్ జిల్లా పూడూరు మం డలం కంకల్ లాల్ పహాడ్ రోడ్డు పనులను పూర్తి చేసే ఉద్దేశం ఎమ్మెల్యేకు ఉందా లేదా అని రవీందర్ సూటిగా నిలదీశారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

?కంకల్ రోడ్డు అసంపూర్తిగా వదిలేయడం వల్ల ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణి కులు, స్థానిక ప్రజలు నిత్యం నానా ఇబ్బం దులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తరచూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా..

కంకల్ రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచి పోవడం వల్ల తరచూ ఘోర రోడ్డు ప్రమాదా లు జరుగుతున్నాయని, ఎంతోమంది అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన గుర్తుచేశారు. ఇంత జరుగుతున్నా, ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ప్రజాప్రతినిధులకు, అధికారులకు కనీస స్పందన లేదని ఆయన తీవ్రంగా మండిప డ్డారు. ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభి ంచి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్న నేటికీ పూర్తి కాకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని రవీందర్ ప్రశ్నించారు. పనులు ప్రారంభించి ఏళ్ల తరబడి జాప్యం చేయడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడమేనా మీ ప్రజా పాలన అని ఆయన ఎద్దేవా చేశారు. పనుల ను సకాలంలో పూర్తి చేయించడంలో పూర్తిగా విఫలమైన ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. డెబ్భై శాతం పనులు పూర్తయినా.. బిల్లుల విడుదలలో అలసత్వం ఎందుకు వహి స్తున్నారు అంటూ మండిపడ్డారు. అంతేకాకు ండా, ఆ పనులకు సంబంధించిన బిల్లులకు సంబంధించి మూడు టోకెన్ నెంబర్లు కూడా వచ్చాయి కానీ నిధులు విడుదల చేయించడం లేదని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు రవీందర్ వెల్లడించారు. అన్ని ప్రక్రియలు పూర్తయినప్పటికీ, బిల్లులు విడుదల చేయిం చడంలో ఎమ్మెల్యే ఎందుకు ఇంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిధులు మంజూరయ్యేలా లేదా బిల్లులు వచ్చే లా చొరవ చూపాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై లేదా అని ప్రశ్నించారు.

ప్రజలక్ష్యంగా ఉద్యమం తప్పదు

?ఇప్పటికైనా ఎమ్మెల్యే తన నిర్లక్ష్య వైఖరిని వీడి, నిలిచిపోయిన కంకల్ రోడ్డు పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని రవీందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి, బాధితులందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరా టాన్ని ఉధృతం చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

మెరుగైన వైద్యం అందించేందుకే

పల్లె దవాఖానాలు



ఎల్లారెడ్డిపేట, : పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పల్లె దవాఖానా లను ఏర్పాటు చేస్తోందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లె దవాఖా నాలను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఆరోగ్య సమాజాన్ని నిర్మించేం దుకు కృషి చేస్తున్నామని అన్నారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పల్లె దవాఖానాలకు వచ్చే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధుల కు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయాలన్నారు. పల్లె దవాఖానాలతో ప్రజలకు వైద్యం అందుబాటులోకి వస్తోం దన్నారు. పల్లె దవాఖానాలు దూర ప్రాంతంలో ఉండడం వల్ల రోగుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ ఆటో ను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ బాలం ాజుయాదవ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్‌ను కోరారు. జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పం చ్ నర్సింలు, ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధి కారి అఫ్జల్‌బేగం, తహసీల్దార్ దివ్యజ్యోతి, ఎంపీ డీవో సత్తయ్య, పీఆర్ ఈఈ సుదర్శన్‌రెడ్డి, వైద్యాధికారి సరియాఅంజుమ్ పాల్గొన్నారు.

కూలి పెంచని యజమానులపై చర్యలు



వేములవాడ, : కాటన్ చీరల కూలి పెంచని యజమానులపై చర్యలు తీసుకోవా లని, సమస్య పరిష్కారానికి అధికారులు సహకరించకుంటే సోమవారం రోజున కలెక్టరేట్ ముందు దీక్ష చేపడుతామని పవరూ మ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్ హెచ్చరించారు. ఈ సందర్భ ంగా వేములవాడ పట్టణంలోని యారన్ ఇన్‌ఫర్మెంట్ అధికారి అనితకు శుక్రవారం కార్మికులందరు కలిసి వినతిపత్రం అందజే శారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కాటన్ చీరల నడిపించే కార్మికుల, ఆసాముల కూలి పెంచాలని చేస్తున్న సమ్మె 19వ రోజుకు చేరుకుందని అన్నారు. చేనేత రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ పవర్లూమ్‌పై చీరల ఉత్పత్తి చేస్తే అధిక లాభాలు ఆర్జించుకుంటూ, కార్మికులకు కూలి పెంచడానికి నిరాకరిస్తున్న యజమానుల మొండి వైఖరిని ఖండిస్తు న్నామని, వారిపై వెంటనే చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. చట్ట వ్యతిరేఖంగా చీరల ఉత్పత్తి చేయిస్తూ కార్మికుల కష్టంతో కోట్లు గడిస్తున్న యజ మానులు తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. జిల్లా కలెక్టర్‌కు పది రోజుల క్రితం వినతిపత్రం అందజేసిన, ఏడీకి అందించి సమస్య పరిష్కరించాలని సూచించారని, ఇంత వరకు చేసింది ఏమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట వ్యతిరేకంగా చీరల ఉత్పత్తి చేస్తున్న యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో తమ ను ఎవరు ఏమీ చేయలేరనే ధీమాతో కార్మికులను అణచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిం చారు. వెంటనే సమస్య పరి ష్కారం చేయకు ంటే సోమవారం రోజున కలెక్టరేట్ ముందు దీక్ష చేసేం దుకు కార్మికులందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బూర మల్లేశం, వద్నాల వీరేశం, నాగేష్, చిరంజీవి, కనుకయ్య తది తరులు ఉన్నారు.

సన్నగా ఉండే వారికే ప్రోటీన్ లోపం ఉంటుందా

వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు

=అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారు రోజూ ఎక్కువ ఆహారం, కేలరీలు తీసుకుం టున్నప్పటికీ వారి శరీరానికి అవసరమైనంత ప్రోటీన్ అందదు. సాధారణంగా ప్రోటీన్ లోపం అంటే సన్నగా ఉండేవారికే వస్తుందని భావిస్తారు. అయితే ఇది సరైన అవగాహన కాదు. కేలరీలు, ప్రోటీన్ రెండూ వేర్వేరు పోషకాలు. శుద్ధి చేసిన ధాన్యాలు, చక్కెర, వేయించిన పదార్థాలు, ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని అధికంగా తీసుకుంటే బరువు పెరుగుతారు. అదే సమయంలో ప్రోటీన్ తీసుకోవడం మాత్రం తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీర బరువును మాత్రమే చూసి పోషకాహార స్థితిని అంచనా వేయడం సరిపోదు.నిండుగా భోజనం చేస్తే..

భారత్‌లో అనేక కుటుంబాల ఆహారంలో అన్న ం, చపాతీలు, ఇతర ధాన్య పదార్థాలదే ప్రధా న భాగం. వీటితోపాటు పప్పులు, పెరుగు, పనీర్, గుడ్లు, చేపలు, చికెన్, సోయా, బీన్స్, శనగలు, గింజలు వంటి ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం అవసరం. అయితే వీటిని తీసుకునే పరిమాణం, తరచుదనం ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లను బట్టి మారుతుంది. రోజుకు మూడు పూటలా భోజనం చేసి, మధ్యలో చిరుతిళ్లు తింటూ బరువు పెరుగుతున్న వ్యక్తి కూడా కండరాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమై



నంత ప్రోటీన్ తీసుకోలేరు. కాబట్టి నిండుగా భోజనం చేస్తున్నామనే భావనతో శరీరానికి కావాల్సిన ప్రోటీన్ అందుతోందని అనుకోవద్దు.ప్రోటీన్లతో ఉపయోగం ఏమిటి.. ప్రోటీన్ కండరాలను కాపాడడంతోపాటు శరీర కణజాలాల మరమ్మత్తు, ఎంజైములు, హార్మోన్ల తయారీ, రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు కీలకంగా ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ కండరాల పరిమాణం, బలం సహజంగానే తగ్గుతాయి. శారీరక శ్రమ లేకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యం లేదా సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి మరింత వేగంగా మారుతుంది. అధిక బరువు ఉన్న వృద్ధుల్లో శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉన్నప్పటికీ కండరాల బలం తగ్గే అవకాశం ఉంటుంది. తూకం యంత్రంపై బరువు స్థిరంగా ఉన్నా కండరాల బలం క్రమంగా తగ్గిపోతుంది. దీనివల్ల నడక, సమతుల్యత, రోజువారీ పనులు చేయడం, అనారోగ్యం లేదా గాయం నుంచి కోలుక ోవడం కష్టమయ్యే అవకాశం ఉంటుంది.

కండరాలను కాపాడుకోవాలి..

బరువు తగ్గే ప్రయత్నాల్లో కేలరీలను తగ్గించ డంపైనే కాకుండా కండరాలను కాపాడుకో వడంపైనా దృష్టి పెట్టాలి. ప్రోటీన్ సరిపడా తీసుకోవడంతోపాటు తగిన శారీరక శ్రమ కూడా అవసరం. ప్రోటీన్ అంటే కేవలం వ్యాయామం చేసే వారికి లేదా కండరాలు పెంచుకోవాలనుకునే వారికి మాత్రమే అవసరమైన పోషకం కాదు. పిల్లలకు ఎదుగుదలకు, పెద్దలకు శరీర కణజాలాల నిర్వహణకు, వృద్ధులకు కండరాల బలం, శారీరక సామర్థ్యాన్ని కాపాడుకోవడానికి ఇది అవసరం. వయసు, శరీర పరిమాణం, శారీరక శ్రమ, ఆరోగ్య పరిస్థితులను బట్టి అవసరమైన ప్రోటీన్ పరిమాణం మారు తుంది. అందువల్ల ప్రతి ప్రధాన భోజనంలో ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం మంచిది. గుడ్లు, పెరుగు, పప్పులు, పనీర్, సోయా, బీన్స్, శనగలు, చేపలు, మాంసం, గింజలు వంటి ఆహారాలను ఆహారపు అలవాట్లకు అనుగుణంగా చేర్చుకోవచ్చు. ప్రోటీన్ లోపం శరీర ఆకారంతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

మోకాళ్ల నొప్పికి ముఖ్య కారణం ఈ రోజువారీ అలవాట్లే.

మోకాళ్ల సమస్యలు వయసు పెరగడం లేదా గాయం వల్ల మాత్రమే వస్తాయని అనుకుంటు న్నారా? మనం ప్రతిరోజూ నడిచే విధానం, కూర్చునే పద్ధతి, వ్యాయామం చేసే తీరు కూడా మోకాళ్లపై ప్రభావం చూపుతాయి. మన శరీర బరువును మోస్తూ నడవడం, మెట్లు ఎక్కడం, కూర్చోవడం, నిలబడటం వంటి ప్రతి పనిలో మోకాళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే మోకాళ్లపై రోజూ పడే చిన్నపాటి అదనపు ఒత్తిడి కూడా కాల క్రమంలో సమస్యలకు కారణమవుతుంది.

కొన్ని అలవాట్లు వెంటనే నొప్పిని కలిగిం చకపోవచ్చు. అందువల్ల అవి హానికరం కావ ని అనిపిస్తుంది. కానీ ఎక్కువసేపు కదల కుండా ఉండటం, మోకాళ్లపై పదేపదే అధిక భారం వేయడం, వ్యాయామం చేసేటప్పుడు సరైన పద్ధతిని పాటించకపోవడం వంటివి కీళ్లు బిగుసుకుపోవడం, కండరాలు బలహీ నపడటం, మోకాళ్లలో అసౌకర్యం వంటి సమస్యలకు దారితీయవచ్చు.

ఎక్కువసేపు కూర్చోవడం

రోజంతా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మోకాళ్లకు మద్దతుగా ఉండే కండరాలు, ముఖ్యంగా తొడ కండరాలు, తుంటి చుట్టూ ఉండే కండరాలు బలహీనపడవచ్చు. కండ రాలు బలహీనంగా ఉంటే రోజువారీ పనుల్లో మోకాళ్లకు సరైన మద్దతు తగ్గుతుంది. అలాగే, మోకాళ్లను వంచి ఎక్కువసేపు కూర్చుంటే లేచినప్పుడు కీళ్లు బిగుసుకుపోయినట్లు అనిపించవచ్చు. కాబట్టి గంటల తరబడి ఒకే చోట కూర్చోకుండా మధ్య మధ్యలో లేచి కొద్దిసేపు నడవడం, కాళ్లను కదిలించడం మంచిది.

ఎక్కువగా మెట్లు ఎక్కడం

మెట్లు ఎక్కడం మంచి వ్యాయామమే. అయితే తగినంత కండరాల బలం లేకుండా పదేపదే ఎక్కువ మెట్లు ఎక్కితే మోకాళ్లపై ఒత్తిడి పెరగవచ్చు. ఇప్పటికే మోకాళ్ల నొప్పి ఉన్నవా రికి లేదా కండరాలు బలహీనంగా ఉన్నవారికి ఇది మరింత అసౌకర్యాన్ని కలిగించవచ్చు. మెట్లు ఎక్కడం మీ రోజువారీ పనిలో భాగమైతే, క్రమంగా శరీరాన్ని అలవాటు చేయాలి. మెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు శరీర భంగిమను సరిగ్గా ఉంచి తొందర పడకుండా వెళ్లాలి

వార్మప్ చేయకుండా వ్యాయామం చేయడం

వార్మప్ లేకుండా ఒక్కసారిగా పరుగెత్తడం, దూకడం, స్క్వాట్స్ చేయడం వంటి వ్యాయా మాలు ప్రారంభిస్తే కండరాలు, కీళ్లపై అదనపు ఒత్తిడి పడవచ్చు. వార్మప్ చేయడం వల్ల శరీరం వ్యాయామానికి క్రమంగా సిద్ధమవుతుంది. అందుకే కఠినమైన వ్యాయా మం మొదలుపెట్టే ముందు కొన్ని నిమిషాలు తేలికపాటి కదలికలు చేయాలి. వ్యాయామం తీవ్రతను కూడా ఒక్కసారిగా కాకుండా క్రమంగా పెంచడం మంచిది.

మోకాలి నొప్పిని పట్టించుకోకపోవడం

నొప్పి ఉన్నా వ్యాయామం కొనసాగించడం మంచిది కాదు. వ్యాయామం తర్వాత కొంత కండరాల నొప్పి సాధారణంగా ఉండొచ్చు. కానీ మోకాలి నొప్పి పదేపదే వస్తుంటే లేదా రోజురోజుకూ పెరుగుతుంటే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పి కలిగించే వ్యాయామాన్ని కొంతకాలం తగ్గించడం లేదా మార్చడం మంచిది. నొప్పి కొనసాగితే వైద్యులని లేదా ఫిజియోథెరపిస్ట్‌ను సంప్రదించాలి.

సరైన సపోర్ట్ లేని బూట్లు వేసుకోవడం

మన పాదాలు, మోకాళ్లు కలిసి పనిచేస్తాయి. సరిగ్గా సరిపోని లేదా తగిన మద్దతు ఇవ్వని బూట్లు వేసుకుంటే నడిచే విధానంలో మార్పు రావచ్చు. దీనివల్ల కాళ్లు, మోకాళ్లపై పడే ఒత్తిడి కూడా మారవచ్చు. సరిపోయే బూట్లను ఎంచుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. దేశంలో అధికంగా

పెరుగుతున్న డెంగ్యూ, విష జ్వరాల కేసులు

వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న అనూహ్య మార్పులు భారత్‌లో డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతోపాటు వేడి సంబంధిత అనారో గ్యాల ముప్పును కూడా పెంచుతు న్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఎల్ నినో ప్రభావంతో సాధారణానికి భిన్నమైన ఉష్ణోగ్రతలు, ఎక్కువ కాలం కొనసాగే పొడి వాతావరణం, అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో వర్షా కాల వ్యాధులు, తీవ్రమైన వేడి కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు ఒకేసారి పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పటికే ఢిల్లీలో ఆగస్టు నెలలో 90 కొత్త డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆ సీజన్‌లో నమో దైన మొత్తం కేసుల సంఖ్య 311కి చేరింది. అదే సమయంలో మలేరియా కేసులు జూలైలో 17 నుంచి ఆగస్టులో 53కి పెరిగాయి.

వాతావరణ మార్పులే కారణం..

ఎల్ నినో కారణంగా ఏర్పడే వాతావరణ మార్పులు దోమల వృద్ధి, వ్యాధుల వ్యాప్తిపై ప్రభావం చూపుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెం ిగడం వల్ల ఏడిస్ ఈజిప్టై దోమలో డెంగ్యూ వైరస్ అభివృద్ధి చెందే వేగం పెరుగుతుంది.



మరోవైపు అసమాన వర్షపా తం కారణంగా ఇళ్లలోని నీటి నిల్వలు, కూల ర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలు, నిర్మాణ ప్రాంతాలు, కాలువల్లో నీరు నిలిచిపోతుంది. ఇవి దోమల పెరుగుదలకు అనుకూల ప్రాం తాలుగా మారుతాయి. అధిక ఉష్ణోగ్ర తలు, పొడి వాతావరణం కలిసిన ప్పుడు వడదెబ్బ, శరీరంలో నీరు తగ్గిపోవడం, తీవ్రమైన వేడి కారణంగా ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెరిగే అవకాశం ఉం టుంది.ఈ లక్షణాలు కనిపిస్తే..

వేడి కారణంగా వచ్చే అనారోగ్యాలు, డెంగ్యూ లక్షణాలు కొన్ని సందర్భాల్లో ఒకేలా కనిపి స్తాయి. తీవ్రమైన వేడి వల్ల అలసట, తల తిరగడం, వేగంగా గుండె కొట్టుకోవడం, కండరాల్లో తీవ్రమైన నొప్పులు, గందరగోళం, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ విషయంలో అధిక జ్వరం, కళ్ల వెనుక తీవ్రమైన నొప్పి, కీళ్లు, కండరాల్లో నొప్పులు, చర్మంపై దద్దుర్లు, వాంతులు లేదా వికారం, రక్తంలోని ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాలు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.జాగ్రత్తలు తప్పనిసరి..

డెంగ్యూ, వేడి సంబంధిత అనారోగ్యాల నుంచి రక్షణ పొందేందుకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి కనీసం ఒకసారి నీటి నిల్వ పాత్రలు, కూలర్ల ట్రేలు, పూల కుండీల కింద ఉండే పాత్రలను ఖాళీ చేసి శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి.

దోమల నివారణకు తగిన దోమల వికర్షకాలను ఉపయోగించడం, కిటికీలు, తలుపులకు మెష్ ఏర్పాటు చేసు కోవడం, పూర్తిగా శరీరాన్ని కప్పే పలుచని దుస్తులు ధరించడం ఉపయోగకరంగా ఉం టుంది. వేడి ఎక్కువగా ఉండే మధ్యాహ్న సమ యంలో బయట శారీరక శ్రమను తగ్గించి, తగినంత నీరు, ఓఆర్ఎస్, కొబ్బరి నీరు లేదా ఎలక్ట్రోలైట్ ద్రవాలు తీసుకోవాలి. అలాగే బహిరంగ కాలువలు, నీరు పొంగిపొర్లే ట్యాం కులు, పేరుకుపోయిన చెత్త వంటి వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు.

తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక
శనివారం, సెప్టెంబర్ 19, 2026

జనరల్ న్యూస్

భారత్, జపాన్ మ్యాచ్‌కు భారీ వర్షం ముప్పు.. రద్దయితే టీమిండియా సెమీస్ చేరేనా..?



హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవల మహిళల ఆసియా కప్ గెలిచి అద్భుతమైన ఆత్మవిశ్వాసంతో ఆసియా క్రీడల బరిలోకి దిగింది. నిన్షిన్ వేదికగా గల కొరోగీ స్పోర్ట్స్ పార్క్ (మైదానంలో జపాన్ జట్టుతో జరిగే నాకౌట్ పోరుతో భారత్ తన వేటను ప్రారంభించనుంది. పురుషుల విభాగంలా కాకుండా, మహిళల టోర్నమెంట్‌లో అగ్రశ్రేణి జట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లతోనే పోటీలను మొదలుపెడతాయి. ఇందులో విజయం సాధిస్తే టీమిండియా సెమీఫైనల్ చేరి బంగ్లాదేశ్ జట్టును ఢీకొంటుంది. మొదటి రోజే వర్షం అంతరాయం కలిగించడంతో బంగ్లాదేశ్, చైనా జట్ల పోరు ఒక్క బంతి కూడా పడకుండానే నిలిచిపోయింది. దీంతో నిర్వాహకులు ర్యాంకింగ్స్ ఆధారంగా బంగ్లాదేశ్‌ను విజేతగా ప్రకటించి సెమీస్ చేర్చారు. మరోవైపు పాకిస్థాన్, థాయ్‌లాండ్ సమరం వర్షం కారణంగా 11 ఓవర్లకు కుదించగా, పాక్ విజయం సాధించి ముందంజ వేసింది.ఐచి ప్రాంతంలో వాతావరణం ఏమాత్రం ఆశాజనకంగా లేదు. మ్యాచ్ జరిగే సమయంలో దాదాపు 86 శాతం వర్షం కురిసే అవకాశం ఉందని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్ వద్ద కొనసాగుతుండగా, ఆకాశం 39 శాతం మేఘావృతమై ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వరుణుడి ప్రతాపంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే విజేతను ఎలా నిర్ణయిస్తారనే దానిపై టోర్నీ నిబంధనలు స్పష్టత ఇస్తున్నాయి. ఆసియా క్రీడల రూల్స్ ప్రకారం ఏదైనా మ్యాచ్ వర్షార్పణమైతే, ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ఆధారంగా ఉన్నత స్థానంలో ఉన్న జట్టు మరుసటి రౌండ్‌కు అర్హత సాధిస్తుంది.
ప్రస్తుత అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు మూడో స్థానంలో కొనసాగుతుండగా, ప్రత్యర్థి జపాన్ ఏకంగా 39వ ర్యాంకు వద్ద ఉంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయినప్పటికీ భారత్‌కు ఎలాంటి నష్టం వాటిల్లదు. మెరుగైన ర్యాంకింగ్ కారణంగా హర్మన్‌ప్రీత్ సేన నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఒకవేళ బంగ్లాదేశ్‌తో జరగబోయే సెమీస్ పోరుకు కూడా వర్షం అడ్డంకిగా మారి రద్దయినా, భారత్ ఇదే ర్యాంకింగ్ నిబంధన ఆధారంగా ఫైనల్ చేరుకుంటుంది.స్మృతి మంధాన షఫాలీ వర్మ (వంటి విధ్వంసకర ఓపెనర్లతో పాటు మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ జట్టుకు కొండంత బలంగా ఉన్నారు. ఆసియా ఖండంలోని ప్రత్యర్థి జట్లపై భారత్‌కు అద్భుతమైన రికార్డు ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్‌లను గెలిపించగల నాణ్యమైన బౌలింగ్ విభాగం ఉండటంతో స్వర్ణ పతకం సాధించే ఫేవరెట్‌గా భారత అమ్మాయిలు బరిలోకి దిగుతున్నారు. వాతావరణం సహకరించి ఆట సాగినా, లేక వర్షం అడ్డుపడినా తదుపరి దశకు చేరుకునే అవకాశం భారత్‌కే బలంగా ఉంది




3వ టీ20లోనూ టీమిండియాదే విక్టరీ.. సిరీస్ క్లీన్ స్వీప్..

ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ 127 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో 222 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ 14.1 ఓవర్లలో 94 పరుగులకే ఆలౌట్ అయింది. నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్ చెరో మూడు వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ రెండు వికెట్లు, జస్ప్రీత్ బుమ్రా, యశ్ ఠాకూర్ చెరో వికెట్ పడగొట్టారు.అత్యంత వేగంగా సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా అభిషేక్ శర్మ నిలిచాడు. అతను 30 బంతుల్లోనే ఈ మైలురాయిని చేరుకుని, రోహిత్ శర్మ రికార్డును బద్దలు కొట్టాడు. 2017లో ఇండోర్‌లో శ్రీలంకపై రోహిత్ 35 బంతుల్లో సెంచరీ సాధించాడు.అభిషేక్ శతకం, శాంసన్ హాఫ్ సెంచరీ..భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. అభిషేక్ 34 బంతుల్లో 108 పరుగులు చేయగా, సంజు సామ్సన్ 35 బంతుల్లో 50 పరుగులు చేశాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 59 బంతుల్లో 142 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.ఆఫ్ఘనిస్తాన్ తరపున అజ్మతుల్లా ఉమర్జాయ్ రెండు వికెట్లు తీయగా, రషీద్ ఖాన్, అబ్దుల్లా అహ్మద్జాయ్ చెరో వికెట్ తీసుకున్నారు. భారత్ తరపున ముగ్గురు ఆటగాళ్లు రనౌట్ అయ్యారుఇరుజట్ల ప్లేయింగ్ 11..
భారత్ -- సంజు శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, యశ్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా.ఆఫ్ఘనిస్థాన్- ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మనుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సెడిఖుల్లా అటల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, దర్విష్ రసూలీ, నూర్-ఉల్-రహమాన్, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, ముజీబ్ ఉర్ రహక్, ఫూజుల్ రహక్.

టీమిండియా తో తలపడే జట్లు ఇవే..?



ఆసియా గేమ్స్ షెడ్యూల్ వచ్చేసిందిగా..
ఆసియా గేమ్స్ 2026 సెప్టెంబర్ 19న జపాన్‌లో ప్రారంభం కానున్నాయి. ఈసారి, ఈ క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్నాయి. ముఖ్యంగా, ఆసియా క్రీడలలో క్రికెట్‌ను మరోసారి చేర్చిన సంగతి తెలిసిందే. చైనాలో జరిగిన గత క్రీడలలో క్రికెట్‌ను మొదటిసారిగా చేర్చారు. పురుషుల, మహిళల విభాగాలలో భారత్ స్వర్ణ పతకాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు, భారత జట్టు మరోసారి స్వర్ణం గెలవాలని లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే, స్వర్ణ పతకం వైపు భారత జట్టు ప్రయాణం ఎలా ఉండబోతోంది? ఆసియా గేమ్స్ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ విషయం ఇప్పుడు వెల్లడైంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం నాడు ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట మహిళల క్రికెట్, ఆ తర్వాత పురుషుల క్రికెట్ ఆడతారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్నప్పటికీ, భారత జట్టు ఆతిథ్య జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 18న సాయంత్రం 5:30 గంటలకు (ఐఎ) జరుగుతుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 20న రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 22న కాంస్య పతకం కోసం మ్యాచ్, ఆ తర్వాత స్వర్ణ పతకం కోసం ఫైనల్ జరుగుతుంది.పురుషుల క్రికెట్ షెడ్యూల్..
పురుషుల క్రికెట్ విషయానికి వస్తే, దీనిని



ఆసియా గేమ్స్ షెడ్యూల్ వచ్చేసిందిగా..
ఆసియా గేమ్స్ 2026 సెప్టెంబర్ 19న జపాన్‌లో ప్రారంభం కానున్నాయి. ఈసారి, ఈ క్రీడలు జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్నాయి. ముఖ్యంగా, ఆసియా క్రీడలలో క్రికెట్‌ను మరోసారి చేర్చిన సంగతి తెలిసిందే. చైనాలో జరిగిన గత క్రీడలలో క్రికెట్‌ను మొదటిసారిగా చేర్చారు. పురుషుల, మహిళల విభాగాలలో భారత్ స్వర్ణ పతకాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు, భారత జట్టు మరోసారి స్వర్ణం గెలవాలని లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే, స్వర్ణ పతకం వైపు భారత జట్టు ప్రయాణం ఎలా ఉండబోతోంది? ఆసియా గేమ్స్ షెడ్యూల్ విడుదల కావడంతో ఈ విషయం ఇప్పుడు వెల్లడైంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం నాడు ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్ల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొదట మహిళల క్రికెట్, ఆ తర్వాత పురుషుల క్రికెట్ ఆడతారు. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19న ప్రారంభం కానున్నప్పటికీ, భారత జట్టు ఆతిథ్య జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ సెప్టెంబర్ 18న సాయంత్రం 5:30 గంటలకు (ఐఎ) జరుగుతుంది. ఆ తర్వాత, సెప్టెంబర్ 20న రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. సెప్టెంబర్ 22న కాంస్య పతకం కోసం మ్యాచ్, ఆ తర్వాత స్వర్ణ పతకం కోసం ఫైనల్ జరుగుతుంది.పురుషుల క్రికెట్ షెడ్యూల్..
పురుషుల క్రికెట్ విషయానికి వస్తే, దీనిని క్రికెట్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 17న మొదలవుతాయి. ఎనిమిది జట్లతో మహిళల క్రికెట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు జరగనుండగా, 10 జట్లతో పురుషుల క్రికెట్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 3 వరకు జరుగుతుంది.జపాన్‌తో తలపడనున్న భారత మహిళల జట్టు..భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు రెండు ఈవెంట్లలోనూ నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రవేశించాయి. మహిళల ఈవెంట్ నేరుగా క్వార్టర్ ఫైనల్ రౌండ్‌తో ప్రారంభమవుతుంది. నాలుగో క్వార్టర్ ఫైనల్‌లో రెండు భాగాలుగా విభజించారు. మొదటగా, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, జపాన్, హాంగ్ కాంగ్, మలేషియా, ఓమన్ జట్లు పాల్గొనే గ్రూప్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ గ్రూప్ దశ మ్యాచ్‌లు సెప్టెంబర్ 24 నుంచి 26 తేదీల మధ్య నిర్వహించబడతాయి. ఆ తర్వాత, సెప్టెంబర్ 28న క్వార్టర్-ఫైనల్స్ ప్రారంభమవుతాయి. ఈ రౌండ్‌లో భారత జట్టు బరిలోకి దిగనుంది. అయితే, గ్రూప్ దశ ముగిసిన తర్వాతే భారత్ ఏ జట్లతో తలపడుతుందో తెలుస్తుంది.

బంగారం ధరల్లో ఊహించని మార్పు



బంగారం, వెండి ధరలు మళ్లీ యూటర్న్ తీసుకున్నాయి. వినియోగదారులకు ఊహించని విధంగా షాకిస్తున్నాయి. రోజురోజుకు తీపి కబురు చెబుతూ భారీగా దిగి వచ్చిన ధరలు.. ఒక్కసారిగా ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం, వెండి ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిన్న ఒక్క రోజే ధరలు భారీ స్థాయిలో పెరగడం కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. తులంపై సుమారు 3 వేల రూపాయలకుపైగా పెరిగింది. అదే విధంగా వెండిపై స్వల్పంగా పెరిగింది. తాజాగా సెప్టెంబర్ 4వ తేదీన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,510 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,560 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,670 వద్ద ట్రేడవుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,16,520 వద్ద ట్రేడవుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,55,360 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,42,410 వద్ద కొనసాగుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,20,110 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి ధరల విషయానికొస్తే.. రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతోంది. అయితే బంగారం కంటే వెండి కొంత ఊరటనిస్తోంది. ధరలలో పెద్దగా ప్రభావం చూపడం లేదు.

పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి గుడ్ న్యూస్.. ఒకేసారి అకౌంట్లోకి రూ.10 లక్షలు..



దేశంలోని ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీని వల్ల కొత్తగా 51 లక్షల మంది ఉద్యోగులకు పీఎఫ్ ప్రయోజనాలు దక్కనున్నాయి. చివరిసారిగా 2014లో రూ.7500 నుంచి రూ.15 వేలకు పీఎఫ్ శాలరీ లిమిట్ పెంచారు. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత ఒకేసారి రూ.10 వేలు పెంచి రూ.25 వేలుగా నిర్ణయించారు. దీంతో రూ.25 వేల వరకు జీతం పొందేవారు తప్పనిసరిగా పీఎఫ్ పరిధిలోకి రానున్నారు. వారికి కూడా పెన్షన్, జీవిత బీమా ప్రయోజనాలు లభించనున్నాయి. అయితే పీఎఫ్ వేతన పరిమితి పెరగడం వల్ల ఉద్యోగులకు ఏయే లాభాలు ఉంటాయనే విషయాలు ఇప్పుడు చూద్దాం.బీమా సౌకర్యం రూ.10 లక్షలకు పెరుగుతుందా..?
పీఎఫ్ శాలరీ లిమిట్ రూ.25 వేలకు పెంచేందుకు బుధవారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. త్వరలోనే దీనిపై అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి. అయితే దీని వల్ల పెన్షన్లు, బీమా పరిమితి కూడా పెరిగే అవకాశముంది. పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి కేంద్రం పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసినవారికి 60 ఏళ్ల తర్వాత ప్రతీ నెలా పింఛన్ అందుతుంది. ఈ పింఛన్ ఎంత అందుతుందనేది మీ శాలరీని బట్టి ఉంటుంది. శాలరీ ఎక్కువ ఉంటే పెన్షన్ సొమ్ము ఎక్కువ అందుతుంది. ఇప్పుడు శాలరీ లిమిట్‌ను పెంచడం వల్ల పెన్షన్ సొమ్ము కూడా ఆటోమేటిక్‌గా పెరగనుంది. దాదాపు 67 శాతం వరకు పెన్షన్ సొమ్ము పెరిగే అవకాశం ఉంది. ఇక పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం లైఫ్ ఇన్సూరెన్స్ ప్రయోజనం అందిస్తోంది. ప్రస్తుతం దీని పరిమితి రూ.7 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ.10.50 లక్షలకు పెరుగుతుందని అంచనా. ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిన వ్వాత దీనిపై స్పష్టత రానుంది.
పెన్షన్ కూడా పెరిగే అవకాశం
ప్రస్తుతం ఉన్న రూ.15 వేల పరిమితి ఆధారంగా బీమా పరిమితిని నిర్ణయిస్తున్నారు. ఇప్పుడు రూ.25 వేలకు పెరగడం వల్ల బీమా సొమ్ము కూడా పెరుగుతుంది. ప్రస్తుత ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం ఉద్యోగి సర్వీసులో ఉన్నప్పుడు మరణిస్తే కనీసం రూ.2.5 లక్షలు, గరిష్టంగా రూ.7 లక్షలు కుటుంబసభ్యులకు అందుతుంది. అదే విధంగా పెన్షన్ కూడా పెరుగుతుంది. ప్రస్తుతం కనీస పెన్షన్ రూ.వెయ్యిగా ఉండగా.. జీతంను బట్టి

యూపీఐ వాడేవారికి కేంద్రం శుభవార్త.. ఈ ఏడు లావాదేవీలు పూర్తిగా ఫ్రీ




కేంద్ర ప్రభుత్వం వ్యాపారులకు యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలను అమలు చేయనున్న విషయం తెలిసిందే. అక్టోబర్ 15వ తేదీ నుంచి ఈ కొత్త విధానం ప్రవేశపెట్టనున్నారు. దీంతో రూ.2 వేలుపైబడి కస్టమర్ నుంచి స్వీకరించే యూపీఐ పేమెంట్స్‌కు వ్యాపారులు బ్యాంకులు, పేమెంట్ ఆపరేటర్లకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీని వల్ల కస్టమర్లపై ఎలాంటి భారం పడకపోయినప్పటికీ.. వీటిని చెల్లించాల్సిందిగా కస్టమర్లను వ్యాపారులు బలవంతపెట్టే అవకాశం కూడా లేకపోలేదు. దీంతో సామాన్య ప్రజల్లో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఏడు రకాల యూపీఐ లావాదేవీలు ఎలాంటి టెన్షన్ లేకుండా ఉచితంగా నిర్వహించుకోవచ్చు. ఆర్బీఐ, ఎన్‌పీసీఐ నిబంధనల ప్రకారం ఇవి పూర్తిగా ఉచితం. వీటిపై ఒక్క రూపాయి కూడా మీరు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఆ ఏడు లావాదేవీలు ఏంటో ఇప్పుడు చూద్దాం.ఈ 7 లావాదేవీలు పూర్తిగా ఫ్రీ..
-ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి యూపీఐ రోజువారీ నగదు లిమిట్ వరకు ఎంత అయినా పంపించుకోవచ్చు. ఈ ట్రాన్సాక్షన్లకు ఎటువంటి ఛార్జీలు పడవు. ఇవి పూర్తిగా ఉచితం. ఇక ఇతరుల నుంచి మీరు అందుకునే సొమ్ముపై కూడా ఎలాంటి ఛార్జీలు పడవు-టీ షాప్, కిరాణా షాప్ వంటి చిన్న వ్యాపారుల వద్ద నెలకు రూ.లక్ష వరకు చేసే నగదు బదిలీపై ఎలాంటి ఛార్జీలు పడవు. దీంతో ఎలాంటి చింత లేకుండా చేసుకోవచ్చు.-ఇక వ్యాపారుల వద్ద రూ.2 వేలలోపు చేసే యూపీఐ పేమెంట్స్‌కు ఎలాంటి ఛార్జీలు పడవు. రూ.2వేలుపైబడి పంపితేనే వ్యాపారికి ఎండీఆర్ ఛార్జీలు పడతాయి.-ప్రభుత్వ చలాన్లు, పన్నులు, సేవలు, నిధులకు సంబంధించి చేసే యూపీఐ లావాదేవీలకు పూర్తిగా ఉచితం. కేవలం యుటిలిటీ బిల్లులకు మాత్రమే ఛార్జీలు పడతాయి-యూపీఐ ఆటో మ్యాండేట్ లావాదేవీలు పూర్తిగా ఉచితం. యుటిలిటీ బిల్లులు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, సిప్‌లకు ఆటో పేమెంట్ మోడ్‌లో చెల్లింపులు చేస్తుంటే



ఎన్ని సినిమాలు చేసాం అన్నది కాదు..

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.హీరోయిన్స్ చాలా మంది తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని తపన పడుతుంటారు. ఛాలెంజింగ్ రోల్స్ వస్తే తమ సత్తా చాటాలని ఎప్పుడు ఎదురుచూస్తుంటారు. మరికొంతమంది గ్లామర్ రోల్స్ చేస్తూ ఆడియన్స్ ను మెప్పిస్తున్నారు. తాజాగా ఓ ముద్దుగుమ్మ వరుసగా సినిమాలు చేయడం కంటే ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేయడమే ముఖ్యం అంటుంది ఆ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు ఆషికా రంగనాథ్ ఎక్కువగా కన్నడ సినిమాల్లో నటిస్తూ పాపులర్ అయ్యింది. ఆతర్వాత తెలుగు, తమిళ చిత్రాలలో కూడా కనిపించింది. ఈముద్దుగుమ్మ 1996 ఆగస్టు 5న కర్ణాటకలోని తుమకూరులో రంగనాథ్, సుధా రంగనాథ్ దంపతులకు జన్మించింది. ఈ అమ్మడికి అనూషా రంగనాథ్ అనే అక్క ఉంది, ఆమె కూడా కన్నడ చిత్రాలలో నటించి మెప్పించింది. ఆషికా ట్రీస్టైల్, బెల్లీ డ్యాన్స్, వెస్ట్రన్ డ్యాన్స్‌లో శిక్షణ పొందింది. 2014లో క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో రన్నర్-అప్‌గా నిలిచింది.ఆషికా 2016లో కన్నడ చిత్రం క్రేజీ బాయ్తో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో ఈ చిన్నదాని నటనకు సైమా అవార్డ్‌లో ఉత్తమ డెబ్యూ నటిగా నామినేషన్ లభించింది. ఆ తర్వాత రాంబో 2 , రేమో, మధగజ చిత్రాలలో నటించింది. చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.దమూరి కల్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత నాగార్జునతో నా సామిరంగ (2024)లో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం ఆగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.ఇదిలా ఉంటే తాజాగా ఆషిక చేసిన సినిమాల్లో నటించడం కంటే నాకు పాత్రలే ముఖ్యం అంటుంది. హీరోయిన్‌గా అవకాశాలు రాచాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు.వడం ఒక ఎత్తైతే వచ్చిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపంచాలనేదే నా కోరిక. స్టార్ హీరోల సినిమాల్లో నటించడం కంటే.. తన ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో మెరవడం ముఖ్యం అంటూ చెప్పుకొచ్చింది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది ఈ చిన్నది.



ఒకే ఒక్క సినిమాతో ఆకట్టుకుంది.. కట్ చేస్తే కనిపించకుండాపోయింది

చాలా మంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే ప్రేక్షకులను మెప్పించి మాయం అయిపోతుంటారు. ఆతర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అవుతుంటారు. ఇంకొంతమంది సినిమాల్లో కనిపించపోయినా సోషల్ మీడియా ద్వారా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ను కనువిందు చేస్తుంటారు. అలాగే పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా.. ఆమె ఎవరో గుర్తుపట్టారా.?ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్ మీడియాలో తన అందాలతో కుర్రకారును కవ్విస్తున్న ఆ చిన్నది ఎవరో కాదు.. తెలుగులో ఒకే ఒక్క సినిమా చేసి పాపులర్ అయ్యింది.. ఆమె పేరు సంయుక్త హెగ్డే . యంగ్ హీరో నిఖిల్ నటించిన కిరాక్ పార్టీ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది. అందం అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. అంతే కాదు కొన్ని వివాదాల్లోనూ ఇరుక్కుంది ఈ భామ. ఇంతకూ ఆ చిన్నది ఎవరో కనిపెట్టారా.? సోషల్

థియేటర్లలో ఉండగానే ఓటీటీలోకి వచ్చేసిన 'ఇరుముడి'.. రవితేజ బ్లాక్ బస్టర్ సినిమాను ఎక్కడ చూడొచ్చంటే?



మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఇరుముడి'. ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ డివోషనల్ థ్రిల్లర్ సినిమా సంచలన విజయం సాధించింది. ట్రేడ్ నిపుణులు సైతం ఆశ్చర్యపోయేలా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టింది. ఇప్పటికే ఈ ఇరుముడి సినిమా రూ. 250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది. కాగా థియేటర్లలో ఈ సినిమా రిలీజై దాదాపు నెల రోజులు కావస్తోంది. అయినా ఇప్పటికీ రవితేజ సినిమాకు హౌస్ ఫుల్ కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చోట్ల గుంపులు గుంపులుగా ట్రాక్టర్లలో వెళ్లి మరీ ఈ సినిమాను చూసేస్తున్నారు. అయితే ఇలా థియేటర్లలో ఉండగానే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఇరుముడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ శుక్రవారం (సెప్టెంబర్ 18) అర్ధరాత్రి నుంచే ఇరుముడి సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇరుముడి సినిమా అందుబాటులోకి వచ్చింది.మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఇరుముడి సినిమాను నిర్మించారు. రవితేజ సరసన ఫ్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటించగా, కూతురిగా బేబీ నక్షత్ర క్యూట్ యాక్టింగ్ తో మెప్పించింది. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, స్వాసిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించారు. కాగా ఈ సినిమాలోని పాటలు ఛార్ట్ బస్టర్స్ గా నిలిచాయి. ముఖ్యంగా మల్లెపూల పల్లకి సాంగ్ థియేటర్లలో వచ్చినప్పుడు



గణేషుని పూజా ప్రసాదాన్ని నిరాకరించిన 'రామయణం' హీరో రణ్‌బీర్ కపూర్..

బాలీవుడ్ చాక్లెట్ హీరో రణబీర్ కపూర్ ప్రస్తుతం 'రామాయణం' చిత్రంలో నటిస్తున్నాడు. ఇందులో ఆయన శ్రీరాముడిగా నటిస్తున్నాడు. న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి సీతగా కనిపించనుంది. ఇటీవలే 'రామాయణం' నుంచి రిలీజైన 'జై జై రామ్' పాటకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇంతలోనే రణబీర్‌కు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలో వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత రణబీర్ ప్రసాదం తీసుకోవడానికి నిరాకరిస్తూ కనిపించారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని చూసిన నెటిజన్లు రామయాణం హీరోపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో ఇప్పటిది కాదు, 2023 నాటిది. ఆ వీడియోలో రణబీర్ కపూర్ వినాయకుడిని దర్శనం చేసుకున్న తర్వాత అక్కడున్న పూజారి హీరోకు ప్రసాదం ఇస్తారు. అయితే దీనిని స్వీకరించిన 'రణ్ బీర్ పూర్ ఇప్పుడు 'నేను డైట్‌లో ఉన్నాను, మీరే తినండి' అంటూ తన చేతిలో ఉన్న ప్రసాదాన్ని మరొక వ్యక్తికి ఇచ్చాడు రణ్ బీర్ కపూర్.ఈ పాత వీడియో మళ్లీ వెలుగులోకి వచ్చిన తర్వాత, కొంతమంది సోషల్ మీడియా యూజర్లు రణబీర్‌ను విమర్శిస్తున్నారు. ప్రసాదాన్ని నిరాకరించడం సరైన పద్ధతి కాదంటూ కొందరు రణ్ బీర్ ను ట్రోల్ చేస్తున్నారు.ఇదే క్రమంలో రామాయణం సినిమాను కూడా ప్రస్తావిస్తున్నారు. 'బీఫ్ తినే వ్యక్తి ప్రసాదం ఎలా తింటాడు, పైగా అతనికి శ్రీరాముడి పాత్ర ఇచ్చారు' అని కొందరు నెటిజన్లు తీవ్రంగా రణ్ బీర్ కపూర్ ను విమర్శిస్తున్నారు.నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణుడిగా కనిపించనున్నారు. 'రామాయణం' రెండు భాగాలుగా విడుదల కానుంది మరియు మొదటి భాగం 2026 దీపావళికి విడుదలయ్యే అవకాశం ఉంది.

చిరంజీవి మూడు సినిమాలు రీమేక్ చేసి బ్లాక్ బస్టర్ కొట్టిన ఇద్దరు స్టార్ హీరోలు



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన చిత్రం రుద్రవీణ. 1988లో విడుదలైన ఈ సినిమా, ఆ సమయంలో చిరంజీవికున్న మాస్ ఇమేజ్‌కు భిన్నంగా, ఒక సామాజిక అంశాన్ని ఎంచుకుని తెరకెక్కింది. కె. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కుల వివక్ష, అంటరానితనం, సమాజ సేవ, తండ్రీ కొడుకుల మధ్య సంఘర్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. చిరంజీవి తన సూర్యం పాత్రలో అద్భుతమైన నటన కనబరిచినా, వాణిజ్యపరంగా ఆశించిన విజయం సాధించలేకపోయింది. అయినప్పటికీ, ఈ చిత్రం జాతీయస్థాయిలో నర్గీస్ దత్ అవార్డును గెలుచుకుంది. ఇళయరాజాకు ఉత్తమ సంగీత దర్శకుడిగా, ఎస్పీ బాలసుబ్రమణ్యానికి ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో నంది అవార్డులు కూడా దక్కాయి.రుద్రవీణ విడుదలైన అదే 1988లో, ఈ చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేశారు. ఆశ్చర్యకరంగా, దర్శకుడు మళ్లీ కె. బాలచందరే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో ఉన్నాల్ ముడియుమ్ తంబి పేరుతో ఈ చిత్రం రూపొందించబడింది. తెలుగులో చిరంజీవి చేసిన సూర్యం పాత్రను తమిళంలో కమల్ హాసన్ ఉదయమూర్తిగా పోషించారు. ఈ రీమేక్ లోని మరో విశేషం ఏమిటంటే, తండ్రి పాత్రను రెండు భాషలలోనూ సీనియర్ నటుడు జెమినీ గణేశన్ పోషించారు. అలాగే, తెలుగు రుద్రవీణకు సంగీతం అందించిన ఇళయరాజానే తమిళ వెర్షన్‌కు కూడా సంగీతం అందించడం వల్ల, కథతో పాటు సంగీత ప్రపంచం కూడా తమిళంలో కొనసాగింది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది, కమల్ హాసన్ నటనకు మంచి గుర్తింపు లభించింది.ుద్రవీణ లాంటి క్లాస్ సినిమా తర్వాత అదే 1988లో చిరంజీవి నటించిన యముడికి మొగుడు ఒక పక్కా కమర్షియల్ బ్లాక్‌బస్టర్. ఈ చిత్రంలో చిరంజీవి కాళీ, బాలరాజు అనే ద్విపాత్రాభినయం చేశారు. యమలోకం, భూలోకం మధ్య సాగే ఈ ఫాంటసీ కథాంశం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కైకాల సత్యనారాయణ యముడిగా, అల్లు రామలింగయ్య చిత్రగుప్తుడిగా నటించి హాస్యాన్ని పండించారు. రాజ్-కోటి అందించిన సంగీతం, వేటూరి పాటలు సినిమా విజయానికి దోహదపడ్డాయి. ఈ భారీ విజయం సాధించిన చిత్రాన్ని 1990లో తమిళంలో రజనీకాంత్ కథానాయకుడిగా అతిశయ పిరవి పేరుతో రీమేక్ చేశారు. ఎస్.పి. ముత్తుంగీతం అందించారు. తెలుగులో చిరంజీవి పోషించిన కాళీ, బాలరాజు పాత్రలను తమిళంలో రజనీకాంత్ చేశారు. తెలుగులో రాజ్-కోటి సంగీతం అందించగా, తమిళంలో ఇళయరాజా సంగీతం అందించడం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఈ చిత్రంలోని కింగ్ కాంగ్ అనే మరుగుజ్జు నటుడి డ్యాన్స్ సన్నివేశం చాలా సంవత్సరాల తర్వాత ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యి, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, ఈ రీమేక్ రజనీకాంత్‌కు పెద్ద విజయాన్ని అందించలేకపోయింది.

ఊహించని ట్విస్ట్.. డాన్సర్స్ అసోసియేషన్ టెంపరరీ ప్రెసిడెంట్‌గా రఘు మాస్టర్



డాన్సర్స్ అసోసియేషన్ వివాదం కీలక మలుపు తిరిగింది. రఘు మాస్టర్‌ను టెంపరరీ ప్రెసిడెంట్‌గా సభ్యులు ఎన్నుకున్నారు. ఆ తర్వాత రఘు మాస్టర్ మాట్లాడుతూ.. డాన్సర్, మాస్టర్ కాదు.. ఇక్కడ అందరూ మెంబర్స్.. మనకు యూనియన్ కావాలి.. అది ముందుకెళ్లాలి. సుమలత గారితో మాట్లాడినపుడు కూడా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటున్నామా లేదా.. ఏం జరుగుతుందనేది మనం అందరికీ చెప్తున్నామా లేదా అనేది అడిగాను అని అన్నారు. అలాగే అందరికీ వైరల్ అయింది ఏంటంటే.. వాళ్లకు ఫెడరేషన్ సపోర్ట్ లేదనే ప్రెస్ నోట్ రిలీజ్ చేసినపుడు మీరు ఇచ్చే హామీ ఏంటి...? అని ప్రశ్నించారు రఘు. సుమలత చేసే పనులు నాకు నచ్చుతాయి.. కానీ అందరితో ఉంటూ ట్రాన్స్‌పరెంట్‌గా ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ఇక్కడికి ఇన్‌ఫ్లూయెన్స్ అయి ఎవరూ రాలేదు.. ఇది మిస్ యూజ్ కాకుండా దీన్ని త్వరగా ముందుకు తీసుకెళ్లేలా నేను వచ్చాను అన్నారు. అలాగే నేను ప్రెసిడెంట్‌గా పోటీ పడుతున్నానని అనుకున్నారు కానీ అలా రాలేదు ఇక్కడికి.. నేనైనా శేఖర్ అయినా, జానీ వచ్చినా సరే ఎవరైనా యూనియన్ కోసమే పని చేయాలి.వేజెస్ ప్రాబ్లమ్‌లో మనల్ని పక్కన బెడుతున్నారు.. ఇదే

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.